# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

(UGC - AUTONOMOUS)

## Report on

## Awareness Program on "Hackerearth Online Programming Challenge"

**Organized by Dept of CSE - MITS**

**21 January 2017**






**Report Submitted by: Mrs S Kusuma, Asst Professor, Dept of Computer Science & Engineering, MITS**

Department Of Computer Science & Engineering Organized Online Programming challenge on 21/1/2017 for all the third year CSE, Mechanical, Civil, ECE , EEE& II year CSE students.

The objective of this programme was to create awareness on platform Hackerearth to code, participate and take challenges which will be helpful for the future placements.

Hackerearth is a startup technology company based in Bangalore, India that provides recruitment solutions.It has a competitive programming platform which supports over thirty two programming languages (including C, C++, Python, Java, and Ruby).

Resource persons were **Mr. Sachin and Ms. Shruthi** – Program Manager from Hackerearth. Ms. Shruthi gave a detailed presentation on Hackerearth program

Mr. Sachin and Ms. Shruthi also conducted quiz and online programming challenge for 600 students.

Three students got selected in programming challenge & appreciated with the prize from Hackerearth.

**1.Lohitha .L-II year CSE**

**2.Md.Sahil.S-II year CSE**

**3.Nishanth.G-II Year CSE.**

Students are very happy with this programme and requested us to conduct more programs on coding to improve skills.

**.Paper Clips:**

## మిట్స్‌లో హాకర్ అర్థ్ కంపెనీచే ఆన్‌లైన్ ప్రోగ్రామింగ్ చాలెంజెస్‌పై అవగాహన సదస్సు

- **విద్యార్థుల ప్రతిభకు అవగాహన సదస్సులతో పదును పెడుతున్న విజయభాస్కర్ చౌదరి**

**మదనపల్లె జనవరి 21 (ఆంధ్రప్రభ ప్రతినిధి)** విద్యార్థులలోని ప్రతిభకు తరచు అవగాహనా సదస్సులు నిర్వహిస్తూ పదును పెట్టడంలో మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర్ చౌదరి చేస్తున్న కృషి ప్రశంసనీయమని హ్యాకర్ అర్థ్ కంపెనీ ప్రోగ్రాం మేనేజర్లు సచిన్ మరియు శృతిలు అన్నారు. ఇలా ప్రతిభకు పదును పెట్టి దేశంలోనే అత్యున్నత కంపెనీలలో మిట్స్ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నారని అన్నారు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు బిటెక్ విద్యార్థులకు హాకర్ అర్థ్ కంపెనీ వారిచే ఆన్‌లైన్ ప్రోగ్రామింగ్ చాలెంజెస్ అను అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్స్‌గా హ్యాకర్ అర్థ్ కంపెనీ ప్రోగ్రాం మేనేజర్లు సచిన్ మరియు శృతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు పోటీ ప్రపంచంలో ప్రోగ్రామింగ్‌పై ఎక్కువ పట్టు సాదించి ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి కంపెనీ కూడా ఏదైనా ప్రోగ్రాంను సిసి ప్లస్, జావా, ఒరాకిల్, పైథాన్ మొదలైన ల్యాంగ్ వేజ్‌లను ఉపయోగించి చేస్తుంటారని అన్నారు. ఇలాంటి విద్యార్థులు కూడా కంపెనీలకు వెళ్ళి చేయాలని అన్నారు. కానీ హ్యాకర్ అర్థ్ ఆన్‌లైన్ ప్రోగ్రాం చాలెంజ్‌లో విద్యార్థులు వారి బిటెక్ చదువుతున్నప్పుడు కూడా ఇలాంటి చాలెంజెస్‌ను ఎదుర్కోవడానికి విద్యార్థులు వారి వివరాలను ఈ సాఫ్ట్‌వేర్ టూల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. ఇలా రిజిస్టర్ అయిన వారికి పలు కంపెనీలు తమ చాలెంజ్‌లను పంపుతారని వారు వాటిని పూర్తి చేసి వారికి పంపవచ్చని అన్నారు. ఇలాంటి చాలెంజ్‌లను పూర్తి చేసిన విద్యార్థులకు బహుమతులతో పాటు వారు తమ కంపెనీలలో ఉద్యోగాలు కూడా ఇస్తారని తెలిపారు. ఇలాంటి అవకాశాలు మిట్స్ విద్యార్థులకు కల్పిస్తున్న మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ విజయభాస్కర్ చౌదరిని తాము అభినందిస్తున్నామని అన్నారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారి కి ఇలాంటి అవకాశాలు కల్పించి వారి టాలెంట్‌కు పదును పెడుతున్న కళాశాల కరస్పాండెంట్ విద్యార్థుల అభివృద్ది కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు వారు కోడింగ్‌పై పోటీలు, క్విజ్‌లను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జయంత్, వినయ్, హరిప్రియ, భార్గవిలకు బహుమతులు అందించారు. కోడింగ్ నందు లోహిత్, షేక్ సాయిల్, నిషాంత్‌లు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాదిపతి శ్రీదేవి, కోఆర్డినేటర్ సుకుమ, పిఆర్‌ఓ మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రభ Sun, 22 January 2017
epaper.prabhanews.com//c/16277130

# ప్రోగ్రామింగ్‌పై పట్టుంటే కొలువు మీదే



మిట్స్‌లో మాట్లాడుతున్న శృతి

కురబలకోట: ప్రోగ్రామింగ్‌పై పట్టు సాధిస్తే ఉన్నత కెరీర్ సొంతమవుతుందని హ్యాకర్ అర్థ్ కంపెనీ ప్రోగ్రాం ఆఫీసర్లు సచిన్, శృతి అన్నారు. మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ ప్రోగ్రామింగ్ చాలెంజెస్‌పై శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రోగ్రామింగ్‌పై పట్టు సాధించాలన్నారు. ఏదైనా ప్రోగ్రాంను జావా, ఒరాకిల్, సీ, సీప్లస్ తదితర లాంగ్వేజస్‌లో తయారు చేస్తుంటారన్నారు.

సాక్షి Sun, 22 January 2017
epaper.sakshi.com//c/16276906

# 'ప్రోగ్రామింగ్‌పై పట్టుసాధించాలి'

## ★ఆన్‌లైన్ ప్రోగ్రామింగ్ చాలెంజెస్‌పై మిట్స్‌లో అవగాహన

మదనపల్లె, జనవరి 21: ఇంజనీరింగ్, కంప్యూటర్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలపై మొగ్గుచూపుతారని, ఈపోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రోగ్రామింగ్‌పై పట్టుసాధించాలని హ్యాకర్ ఆర్థ్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్స్ సచిన్ అండ్ శృతిలు పేర్కొన్నారు. శనివారం అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్స్‌సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు హాకర్ ఆర్థ్ కంపెనీ వారిచే 'ఆన్‌లైన్ ప్రోగ్రామింగ్ చాలెంజెస్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్స్‌గా హ్యాకర్ ఆర్థ్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్స్ సచిన్ అండ్ శృతిలు హాజరై అవగాహన కల్పించారు. పోటీప్రపంచలో ప్రోగ్రామింగ్‌పై ఎక్కువ పట్టుసాధించి ఉండాలన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా విద్యార్థుల ప్రతిభ బహుమతులతో పాటు బిటెక్ అయిన వెంటనే వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుంటారన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, కోడింగ్‌పై పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈపోటీలలో సిఎస్ఇ నుంచి జయంత్, వినయ్, హరిప్రియ, భార్గవి, కోడింగ్ నుంచి లోహిత్, సేక్‌సాయిల్, నిషాంత్ బహుమతులు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, కో-ఆర్డినేటర్ కుసుమ తదితరులు ఉన్నారు.